# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

## యేసు మరియు జక్కయ్య



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



ఒక దినమున
యేసు యెరికో
పట్టణము
గుండా
పోతున్నాడు.
చాలాకాలం
క్రితం ఈ
పట్టణము
యెహోషువ
చేత నాశనము
చేయబడింది.



ఇప్పుడు ఆ
పట్టణము తిరిగి
నిర్మించబడగా
అనేకమంది
ప్రజలు
అందులో
నివసించారు.
వారిలో
జక్కయ్య
ఒకడు.



బహుశా ప్రజల యొద్దనుండి బలవంతముగా పన్నులు వసూలు చేయడంవలన ప్రజలు జక్కయ్యను యిష్టపడలేదు. పన్ను అంతటిని ప్రభుత్వమునకు అప్పగింపక చాలా ధనమును జక్కయ్య తన వద్ద అక్రమంగా ఉంచుకోన్నాడు.

తాను చేయుచున్న పనివలన అతడు గొప్ప ధనవంతుడయ్యాడు. బహుశా అతనికి చాలా పెద్ద యిల్లు ఉండి ఉండవచ్చు.



కాని జక్కయ్య చాలా పొట్టివాడు. డబ్బు విషయములో మాత్రం చాలా గట్టివాడు. మిగతావారిలాగా అతను ఎత్తు పెరగలేకపోయాడు.




దేవుని కుమారునిగా
తనను ప్రకటించుకొనిన నజరేతు వాడైన
యేసు యెరికో పట్టణములో ఉన్నాడని జక్కయ్య
తెలుసుకొని ఆయనను చూడటానికి వెళ్ళాడు.



అనేకమంది ప్రజలు గూమిగూడి ఉండుటవలన వారందరూ తనకంటె ఎత్తుగా ఉండుటవలన అతను యేసును చూడలేకపోయాడు.



అప్పుడు జక్కయ్య
ఒక ఉపాయమును
ఆలోచించి
పరుగెత్తి యేసును
చూచుటకు ఒక
మేడి చెట్టెక్కాడు.



అతడు మేడిచెట్టు మీద
కూర్చుని యేసుకోరకు
ఎదురుచూస్తున్నాడు.
చెట్టుకోమ్మల మీద
కూర్చోవడం జక్కయ్యకు
సౌకర్యవంతముగా
ఉంది.



నేను ఈ
చెట్టుమీదనుండి
యేసును స్పష్టముగా
చూడగలుగుతానని
అతను అనుకొని
ఉండవచ్చు.

యేసు ఆ చోటుకి వచ్చినప్పుడు
కన్నులెత్తి- "జక్కయ్యా
త్వరగా దిగుము" అని
పిలిచినప్పుడు జక్కయ్య
తన చెవులను తానే
నమ్మలేకపోయాడు.





"ఈ దినమున
నేను నీ యింట
ఉండవలసియున్నది" అని
యేసు తనతో చెప్పినప్పుడు
జక్కయ్య ఆశ్చర్యపోయాడు.
అతడు చెట్టుదిగివచ్చి
యేసును చేర్చుకొన్నాడు.

తన యింటికి యేసు వస్తున్నందుకు
జక్కయ్య మహా సంతోషముగా
ఉన్నాడు. పాపియైన మనుష్యుని యొద్ద
బసచేయుటకు వెళ్లాడని
కొందరు యేసుపై
సణుగుకొన్నారు.





యేసు జక్కయ్యకు ఒక నూతన జీవితమును ప్రసాదించాడు. జక్కయ్య యేసుతో- "ప్రభువా, నా ఆస్తిలో సగము బీదలకిచ్చుచున్నాను; ...



... నేను ఎవనియొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసికొనినయెడల అతనికి నాలుగంతలు చెల్లిస్తాను" అని అన్నాడు.

అందుకు యేసు ఎంతో సంతోషించాడు. ప్రజలు పాపమును విడిచి పరిశుద్ధముగా జీవించాలని ఆయన కోరుకుంటున్నాడు. "నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని" యేసు చెప్పాడు.



యేసు మరియు జక్కయ్య

ఈ కథను మనము బైబిలులో

లూకా 19వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గ్నృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ఎల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16